జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 15 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3



# గాయత్రి జ్ఞాన మహా యజ్ఞం

### ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఆదివారం ఖమ్మం పట్టణంలోని పివిలియన్ గ్రౌండ్ లో అత్యంత ఘనంగా అఖండ జ్యోతి మరియు మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా నిర్వహించిన 108 కుండముల గాయత్రీ జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమం జరిగింది. ఈ మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు

మిగతా 2 లో...





- మంత్రి తుమ్మల కృషితో రూ.249 మంజూరు
- రూ.90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ నిర్మాణం మరియు రెండు మురుగు నీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం
- పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధుల మంజూరు
- మార్చినాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం

# ఖమ్మం నగరాభివృద్ధికి ... అంతర్జాతీయ ప్రమాణాలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ,చేనేత,జౌళి,సహకార మరియు మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దీనికోసం ప్రణాళిక బద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు పేర్కొన్నారు.వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్ట్రార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం,మురుగునీరు ప్రవాహాలను వేరు వేరుగా పైప్లైన్ ద్వారా ఎస్టిపి లకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు వర్షపు నీటి వరద మరియు మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు,మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఆదివారం నాడు ఖమ్మంలోని 10,11,14, 19,20,21,41సహా పలు వార్డులను ఆయన సందర్శించారు. ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ

మిగతా 2 లో...

## ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఖమ్మం జిల్లాలోని 6 మండలాల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెండవ విడత 160 గ్రామ పంచాయతీలకు, 1379 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 91.21 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు.ఉదయం 9 గంటల వరకు 27.78 శాతం, 11 గంటలకు 64.32 శాతం, 1 గంట వరకు 85.95 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి

మిగతా 2 లో...

- రెండవ విడత పోలింగ్ 91.21 శాతం నమోదు
- రెండవ విడతలో 2,26,417 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం
- కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా కలెక్టర్

## సిపిఐ కంచుకోటలో ఎగిరిన కాంగ్రెస్ జెండా..

### ఫలించిన భూక్యా సురేష్ నాయక్ మంత్రం..



**ఖమ్మం, ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జయకేతానం ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్రా రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అదేశాలతో ఖమ్మం క్యాంప్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి.కస్నా తండా ఎన్నికల ప్రచార ఇంచార్జి గా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ని నియమించారు. సురేష్ నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థులు విజయం కోసం గడప గడపకి వెళ్లి అహర్నిశలు శ్రమించి పార్టీ ని విజయ తీరానికి తీసుకు వెళ్లి సిపిఐ పార్టీ కంచుకోటాలో కాంగ్రెస్ జెండా ని ఎగరవేశారు.ఈ పోరు లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా 286 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు.

# టిఆర్ఎస్ హయాంలో 17 కోట్లతో గ్రామ అభివృద్ధి కృషి చేసాము పాలెపు

**అభివృద్ధి చేసే వారిని ఆదరిద్దాం జినుగు శ్రీనివాస రావు ని గెలిపిద్దాం.**

**ఉమ్మడి పార్టీల ఆదరణ ఉన్నది గెలిపే లక్ష్యం మాదాల వెంకటేశ్వరరావు.**






**కల్లూరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** స్థానిక సర్పంచుల ఎన్నికల్లో చెన్నూరు ఓటర్ మహాశయులకు టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా జినుగు శ్రీనివాస రావు ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మరియు కల్లూరు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు చెన్నూరు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల ఆదరణతో నామినేషన్ దాఖలు చేశారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెప రామారావు మాట్లాడుతూ అభివృద్ధి చేసే వారిని ఆదరణ ఇద్దాం గ్రామ అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటు అనే వజ్రా ఆయుధంతో గ్రామ ప్రజలందరూ సర్పంచిగా పోటీ చేస్తున్న జినుగు శ్రీనివాసరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో 17 కోట్ల 70 లక్షల రూపాయలతో చెన్నూరు గ్రామ పంచాయితీ అభివృద్ధిలో తోడ్పాటు జరిగిందని ముఖ్యముగా వైద్య నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి చెన్నూరు గ్రామంతో పాటు పరిసరాల గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, పల్లెలో ప్రతి సందు గొందులను సి సి రోడ్ల తో మరియు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, చెన్నూరు నుండి ఎర్ర బోయినపల్లి రంగాపురాని కి తారు రోడ్డు విస్తరణ మరియు సొసైటీ గూడెం నిర్మాణం, రెండు కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు మరియు గ్రామస్తుల సహాయంతో దేవాలయ నిర్మాణం నిర్వహణ చేపట్టి గ్రామ అభివృద్ధిలో పాలెప కుటుంబం కృషి చూసిన గ్రామ ప్రజానీకం, విద్యావేత్తలు, మేధావులకు అందరికీ సుపరిచితమైన విషయాలు అని విజ్ఞప్తి చేశారు. 17 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును ఫుట్బాల్ గుర్తుపై వేసి సర్పంచి అభ్యర్థి జినుగు శ్రీనివాసరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ అభివృద్ధిలో అందరూ సహాయ సహకారాలు కావాలని చెన్నూరు ఓటర్ మహా సేయులను కోరారు. ప్రజా ఆదరణతో టిఆర్ఎస్ బలపరిచిన సీనియర్ నాయకులు రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే మంచి వ్యక్తి జినుగు శ్రీనివాసరావును మరియు ప్యానెల్ లో బలపరిచిన వార్డు సభ్యులను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి అంతర్జాతీయ ప్రమాణాలు

(మొదటి పేజీ తరువాయి...)

దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ,సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి తుమ్మల పరిశీలించారు.ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.



వచ్చే వర్షాకాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తిచేసి ముంపు లేకుండా చూడాలి ఖమ్మంలో ముంపు అనే ప్రశ్న తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ పథకం లో బాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్ ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు,మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.పుట్టకోటలో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.మంత్రి వెంట రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి.రంజిత్ కార్పొరేటర్లు ఆళ్ళ నిరోష అంజిరెడ్డి, చామకూర వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి...)

మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు.రెండవ విడత పోలింగ్ నిర్వహించిన కామేపల్లి మండలంలో 87.03 శాతం, ఖమ్మం రూరల్ మండలంలో 93.76 శాతం, కూసుమంచి మండలంలో 90.92 శాతం, ముదిగొండ మండలంలో 91.52 శాతం, నేలకొండపల్లి మండలంలో 91.69 శాతం, తిరుమలాయపాలెం మండలంలో 91.57 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 2 లక్షల 48 వేల 239 మంది ఓటర్లకు గాను 2 లక్షల 26 వేల 417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా రెండవ విడతలో 91.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు.ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా 6 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, రెవెన్యూ సిబ్బంది, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి జ్ఞాన మహా యజ్ఞం

(మొదటి పేజీ తరువాయి...)

తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ,గాయత్రీ మాత అనుగ్రహంతో మన సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు, సద్గుణాలు మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా ఇలాంటి మహాయజ్ఞాలు ప్రజల్లో ధర్మబోధన,సద్బుద్ధి,సామాజిక ఐక్యతకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.పూజా కార్యక్రమం అనంతరం యజ్ఞ వేదిక వద్ద మంత్రివర్యులు వేద పండితులను అభినందించి, యజ్ఞ నిర్వహణలో పాల్గొన్న నిర్వాహక కమిటీ సభ్యులను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, సత్సంగ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అఖండ జ్యోతి ముందు దీపారాధన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని నిర్వాహకులు సత్కరించారు.




# అనారోగ్యం పై 'డి' విటమిన్



విటమిన్ 'డి' శరీరానికి ఎంతో అమూల్యమైంది. దీనితో అనారోగ్యాన్ని ఢీ కొట్టవచ్చు. విటమిన్ డి శరీరంలోని అనేక విభాగాలపై శక్తివంతంగా పనిచేస్తుంది. కీలకమైన కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫేట్ వంటి కీలకమైన మినరల్స్‌ను ఇది వంట పట్టించుతుంది. దీనిని సన్‌షైన్ విటమిన్ అని కూడా అంటారు. సూర్యరశ్మి శరీరానికి సోకడం వల్ల ఎముకలు గట్టిపడతాయని శాస్త్రాలలో పేర్కొన్న సంగతి తెలిసిందే. డి-1. డి-2, డి 3 లు సాధారణంగా రోగనిరోధక శక్తిని కలిగిస్తాయి. దంతాలు, ఎముకలు గట్టిపడేందుకు డి విటమిన్ దోహదం చేస్తుంది. ప్రధానంగా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఆకారణంగా బరువుతక్కువ కావడాన్ని నిరోధిస్తుంది. డిప్రెషన్‌ను నియంత్రిస్తుంది.డి విటమిన్‌ను గురించి పట్టించుకోక పోతే, అది శరీరంలో తగు మోతాదులో లేకపోతే ఆరోగ్యం క్షీణిస్తూ ఉంటుందని వైద్యరంగం స్పష్టం చేస్తోంది.

దాదాపు 50 శాతం మందితో విటమిన్ డి లోపం కనిపిస్తోందని వైద్య సర్వేలు తేల్చి చెప్పాయి, ఈకారణంగానే ఇప్పుడు యుక్త వయస్సులోనే కూర్చోలేక పోతున్నారు, నిలుచోలేక పోతున్నారు. 50 సంవత్సరాల వారికి కూడా మోకాళ్ళ నొప్పులు, కీళ్ళ నొప్పులు వస్తున్నాయి. ప్రతి వారు కనీసం 10-20 మైక్రో గ్రాముల మేరకు విటమిన్-డి ప్రతిరోజూ తీసుకోవాలి. అయితే వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.

### చాలా కారణాలు..

విటమిన్ డీ లోపానికి చాలా కారణాలు ఉన్నాయి. శరీరానికి సూర్యకాంతి సోకకుండా సన్‌స్క్రీన్లు ఏర్పాటు చేసుకోవడం, కాలుష్యం బాగా ఉన్న ప్రాంతంలో నివసించడం, బయటికి రాకుండా ఇంట్లోనే ఎక్కువ సమయం గడపడం, ఆరోగ్యానికి దోహదం చేసే విటమిన్లుగల , ముఖ్యంగా విటమిన్ డి ఉండే ఆహార పదార్థాలను తీసుకోక పోవడం, భవనాలలో ఎక్కువగా ఉండడం వల్ల డి విటమిన్ లోపం ఉన్నట్లే.


### ఇబ్బందులు ఏవిటి?

అలసట చెందడం, శరీరంలో ఏదో ఇబ్బంది కరంగా ఉందని అన్ఈజీగా ఫీలవడం, కండరాలు, కీళ్ళు నొప్పులు, కాస్తంత దూరం కూడా నడవలేక పోవడం, మెట్లు ఎక్కలేక పోవడం, కుర్చీలో తప్ప కింద కూర్చోలేక పోవడం, కొందరిలో ఎముకలు చీలడం, వాయడం, పెళుసుగా ఉండడం, జాయింట్ల వద్ద నొప్పులు. ఎక్కువగా జుట్టు రాలడం, గాయాలు మానడానికి చాలా కాలం పట్టడం, జీర్ణకోశ సంబందిత వ్యాధులు రావడం, డిప్రెషన్‌కు గురవడం వంటివి ఉంటాయి.

### తొలిలోనే గుర్తిస్తే..

విటమిన్ డీ లోపం వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన లేకపోయినా, తొలిలో కీళ్ళు, కండరాలు నొప్పులను గుర్తించి వైద్యులకు వద్దకు వెళితే చికిత్సల ద్వారా నయం చేసుకోవచ్చు.

మంచి పోషకాలు ఉన్న టునా వంటి చేపలు, ఎగ్ యోక్స్, సోయా మిల్క్, పాలు, పెరుగు,వెన్న, పుట్టగొడుగులు, చిరుధాన్యాలు, ఆరంజ్ జ్యూస్, కొకో వంటి విటమిన్ డి రిచ్‌ఫుడ్‌లను తీసుకోవచ్చు.



# ఆపద్బాంధవుడు నర్సారెడ్డి



- మేమంతా నర్సారెడ్డి వైపే అంటున్న బీరపల్లి గ్రామస్తులు







**వేంసూర్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బీరపల్లి గ్రామం ఎన్నికల జోరు ఊపందు కోంది అన్న దమ్ముల మధ్య పోటీ నెలకొంది కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ పడుతున్న సర్పంచ్ అభ్యర్థులు కూడా ఒకే కుటుంబానికి చెందిన సోదరులు కావడం విశేషం ముఖ్యంగా మందపాటి నర్సారెడ్డి వెంకటేశ్వర రెడ్డి మరియు సత్యనారాయణ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రావురి జయరావు ప్రచారంలో ముందున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు తనను గెలిపిస్తాయని జయరావు దీమగా ఉన్నారు. ముఖ్యంగా నర్సారెడ్డి చేస్తున్న గొప్ప కార్యక్రమాలు వల్ల ప్రజలు తనను ఆదరిస్తారని సర్పంచ్ అభ్యర్థి చెప్పుకొచ్చారు గ్రామంలో ఉన్న పెద్దలు మందపాటి నర్సారెడ్డి ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన ముందుంటున్నారు ప్రజల చేత నిత్యము జేజేలు కొట్టించుకుంటూ ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వెంటనే సహాయాన్ని అందిస్తున్నారు చాలామంది గ్రామస్తులు నరసారెడ్డి సహాయ పొందిన వారు ఎక్కువ ఉన్నారు తనకున్న దాంట్లో పేదవారికి సహాయం చేయడం అయనకున్న గొప్ప లక్షణం ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ ఆదుకోవడం గ్రామంలో గొప్ప కార్యక్రమాలు చేయడం ఇవన్నీ కూడా నర్సారెడ్డి బలపరిచిన అభ్యర్థికి విజయం చేకూర్చే అవకాశం ఉన్నాయి. సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఓటు బ్యాంకుగా మారె అవకాశం ఎక్కువగా ఉంది. పేదవారి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల తీరిందని చాలామంది గ్రామస్తులు అంటున్నారు మరి ముఖ్యంగా ఆపద్బాంధవుడు ప్రజల మనిషి మంచి మనిషి మహోన్నతుడైన నరసారెడ్డి వైపు మేమంతా ఉంటూ గ్రామస్తులు చెప్పుకొచ్చారు.

# సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ సరళి, బందోబస్త్ ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు పరిశీంచారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామలైన గంధసిరి, చేగొమ్మ, చెరువుమాదారం, తల్లంపాడు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించి ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు.

# జోరు అందుకున్న ఎన్నికల ప్రచారం

- భరణిపాడు లో హోరాహోరి పోరు







**వేంసూరు ప్రజా జ్యోతి డిసెంబర్ 14** మండల పరిధిలోని భరణి పాడు గ్రామంలో ప్రచారంలో ఇరు పార్టీ సర్పంచ్ అభ్యర్థులు దూసుకుపోతున్నారు టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇద్దరు కూడా ప్రచారంలో ముందున్నారు ఎన్నికలు ఇంకా రెండు రోజులు ఉండడంతో ఈరోజు ప్రచారంలో జోరు సాగింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పరసా ప్రసాద్ అలాగే టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకా రాధ కూడా ప్రచారంలో జోరు కొన సాగిస్తున్నారు తను గెలిపించాలని చెప్పుకొచ్చారు ఇక్కడ హోరాహోరీ ప్రచారం కొనసాగుతుంది ప్రజలు ఇద్దరికీ బ్రహ్మరథం పడుతున్నారు చివరికి విజయం ఎవరికి వరించునో చూడాల్సి ఉంది.

# రూరల్ సీపీఎం,బీఆర్ఎస్ కూటమి ప్రభంజనం







**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో రెండు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. అందులో పల్లెగూడెం,దారేడు పంచాయతీలు సీపీఐ పార్టీకి చెందిన సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మిగిలిన 19 పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి.91.03 శాతం పోలింగ్ నమోదు అయింది.అందులో కాంగ్రెస్ పార్టీకి మొత్తం 8 పంచాయతీలలో విజయం సాధించింది.

**అందులో...** 1.కస్నాంతండాలో కాంగ్రెస్ అభ్యర్థి పాపానాయక్ సీపీఐపై గెలుపొందారు.
2.పోలిశెట్టిగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి కళ్లెం జాన్ రెడ్డి గెలుపొందారు..
3.పోలేపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తినేని మహేష్ గెలుపొందారు.
4.తనగంపాడులో కాంగ్రెస్ అభ్యర్థి జర్పుల అశ్వని గెలుపొందారు.
5.మంగళగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి మేకల సత్యనారాయణ గెలుపొందారు.
6.ఆరెంపుల కాంగ్రెస్ అభ్యర్థి బండి సతీష్ గెలుపొందారు.
7.తల్లంపాడులో కాంగ్రెస్ అభ్యర్థి కుమ్మరి అంబేద్కర్ గెలుపొందారు.
8.ఆరెకోడు తండాలో కాంగ్రెస్ అభ్యర్థి జి.శంకర్ గెలుపొందారు.బిఆర్ఎస్ అభ్యర్థులు 5 పంచాయతీలు గెలిచారు.అందులో...
1.గోళ్ళపాడులో బిఆర్ఎస్ అభ్యర్థి గుండు శ్రావణి గెలుపొందారు.
2.తీర్థాలలో బిఆర్ఎస్ అభ్యర్థి భూక్యా శైలజ గెలుపొందారు.
3.చింతపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెంపుల మరియమ్మ గెలుపొందారు.
4.కొండాపురం లో బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి పద్మ గెలుపొందారు. 5.కామంచికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బొప్పి ప్రభాకర్ గెలుపొందారు.
సీపీఎం నాలుగు స్థానాల్లో పోటీ చేసి 4 పంచాయతీల్లో భారీ మెజార్టీతో విజయ దుందుభి మోగించింది.... అందులో 1.పొన్నెకల్లులో సీపీఎం అభ్యర్థి కోటి శ్రీనివాస్ రావు 510 ఓట్ల మెజార్టీతో గెలిచారు.
2.ఆరెకోడులో సీపీఎంఅభ్యర్థి ఆరెంపుల రమాదేవి 93 ఓట్లతో గెలుపొందారు.
3.కాచిరాజు గూడెంలో సీపీఎం అభ్యర్థి మలోత్ హరి 125 ఓట్లతో గెలిచారు.
4.ఎం.వెంకటాయపాలెం సీపీఎం అభ్యర్థి వేగినాటి విజయ్ కుమార్ 914 ఓట్లతో ఘన విజయం సాధించారు.సీపీఐ ఒక స్థానంలో విజయం సాధించింది. గూడూరు పాడులో పుచ్చకాయల శ్రీ దేవి గెలిచారు.పడమటి తండా స్వతంత్ర అభ్యర్థి బోడ భీమా నాయక్ గెలిచారు.పోటీ చేసిన నాలుగు స్థానాల్లో విజయ దుందుభి మోగించిన సీపీఎం అభ్యర్థులను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్,మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్ అభినందనలు తెలిపారు.నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పార్టీలకు,కులమతాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి ఎనిమిదవ డివిజన్ కోట నారాయణపురం లో మిట్టకోలు కృష్ణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని మరియు మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లను మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్ల కోసం పేదలు పదేళ్లుగా ఎదురు చూశారని, వారి ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. తొలి దశలో రూ. 22,500 కోట్లతో మంజూరు చేసిన 4.5 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చిన్నబోయిన వెంకటనారాయణ, కందుకూరి వెంకటనారాయణ, 8వ డివిజన్ అధ్యక్షుడు సంఘాని వెంకటేష్, కలకోటి రవి, బొమ్మ గోపాలకృష్ణ, కనకం నాగేశ్వరరావు, బేవార సత్యం నాయుడు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

